ప్రజాశక్తి

శుక్రవారం 8 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పెరిగిన ట్రాఫిక్ కష్టాలు

- రేపటి నుంచి శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత పనులు
- పెరగనున్న వాహనాల మళ్లింపులు
- అమరావతి రోడ్డులో భారీ వాహనాలన్నీ ఇన్నర్ రింగ్ రోడ్డులోకి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండా మళ్లింపులు చేపడుతున్నారు. ప్రధానంగా లక్ష్మీపురం రోడ్డులో భారీ వాహనాలు మళ్లించడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉండటం వల్ల వీటి ముందు కార్లు ఆపేసి ఎక్కువ మంది వెళ్లిపోతున్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పెరుగుతున్నాయి. అధికారులు మళ్లింపులకు సంబంధించిన రూట్ మ్యాప్ ప్రకటిస్తున్నా కొంత మంది ఎవరికి తోచిన రీతిలో వారు వెళ్లిపోతున్నారు. బస్టాండ్ నుంచి అమరావతి రోడ్డు వైపు వెళ్లే వాహనాలను రింగ్ రోడ్డు, విద్యానగర్, కొరిటపాడు మీదుగా లాడ్జి సెంటర్ వరకు ఒన్‌వేగా అమలు చేయాలని పలువురు ప్రయాణికులు, ఆర్‌టిసి ఉద్యోగులు సూచిస్తున్నారు. అమరావతి రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే వాహనాలను లక్ష్మీపురం, బృందావన్ గార్డెన్స్ మీదుగా కుందుల రోడ్డులోకి ఒన్‌వే చేస్తే బాగుంటుందని చెబుతున్నారు. బ్రాడీపేట 18వ అడ్డ రోడ్డులో కూడా ఎదురురెదురుగా వాహనాలు రావడం వల్ల

బృందావన్‌గార్డెన్స్ సిగ్నల్ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న ఆటో

స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు సిటీ బస్సులను కంకరగుంట గేటు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదురు రోడ్డు నుంచి బ్రాడీపేట 4వ లైనులోకి వచ్చేలా మళ్లించాలని స్థానికులు కోరుతున్నారు. బ్రాడీపేట ఒకటో లైను నుంచి కంకర గుంట వైపు వెళ్లే వాహనాలను మళ్లించాలని పంపాలని సూచిస్తున్నారు.

ట్రాఫిక్ పెరిగినా ఒన్‌వే విధానం అమలు చేయడం లేదు. అడ్డదిడ్డంగా రాంగ్ రూట్‌లో వెళ్లే వారిని నియంత్రిచడం లేదు. గుజ్జనగుండ్ల నుంచి గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలు ఐటిసి వెలకం హోటల్ వద్ద జంక్షన్ మూసివేయడంతో రాంగ్ రూట్‌లో వెళ్తున్నాయి. గార్డెన్స్ సిగ్నల్ పాయింట్ వద్ద పెట్రోలు బంకు నుంచి వాహనాలు ఎదురుగా రావడం

▶ 2లో



దారంతో తయారు చేసిన ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌ను చంద్రబాబుకు బహూకరిస్తున్న మంత్రులు

త్వరలో ఆదరణ-3 పథకం

- సెలూన్‌లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- రానున్న నాలుగేళ్లలో బీసీలకు 2 లక్షల కోట్ల ఖర్చు
- జాతీయ చేనేత దినోత్సవంలో సిఎం చంద్రబాబు
- ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం : మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

ఉమ్మడి రాష్ట్రంలో బీసీల కోసం ఆదరణ పథకాన్ని తెచ్చామని, ఆదరణ-2 పథకం ద్వారా 2014 తర్వాత పనిముట్ల కోసం రూ.964 కోట్లు ఖర్చు పెట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తామని ప్రకటించారు. మంగళగిరిలో గురువారం నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, దీనిద్వారా 40 వేల నాయీబ్రాహ్మణ కుటుంబాలకు

▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ

అక్టోబర్‌లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

6, 7 తేదీల్లో సత్తెనపల్లిలో నిర్వహణ - ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభ సత్తెనపల్లి పట్టణంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో జరుగుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కట్టా శివదుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు 51 మందితో ఆహ్వానం సంఘం శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటైంది. ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కట్ట శివదుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎ.వీరబ్రహ్మం అధ్యక్షత వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో చేనేత కార్మికుల స్థితిగతులు మరింత దుర్భరంగా ఉన్నాయని అన్నారు. పవర్ లూమ్స్ అధికంగా రావడంతో చేనేత కార్మికులకు చాలీచాలని వేతనాలతో బతకాల్సి వస్తోందని, ధర్మవరంలో అధునాతన యంత్రాల వల్ల చేనేత కుటుంబాలు పనులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం అమలు చేయాలని

▶ 2లో

బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవదానం

ఏడుగురికి అమర్చేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా తరలింపు

- 2 లో

పల్నాడు కలెక్టర్ పాఠశాల దత్తత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు దత్తత తీసుకున్నారు. కలెక్టరేట్‌కు సమీపంలో ఉన్న ఈ పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తానని, చదువులో వెనకబడిన విద్యార్థుల ప్రమాణాలను ప్రతినెలా పరిశీలిస్తానని అన్నారు. సిలబస్ పూర్తి చేయడం

▶ 2లో

రూ.5.85 లక్షల వరి విత్తనాలు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి, తెనాలి రూరల్

తెనాలి, పొన్నూరు పట్టణాల్లోనే విత్తన విక్రయదారుల దుకాణాలపై గురువారం విజిలెన్సు అధికారులు దాడులు నిర్వహించారు. తెనాలి పట్టణం, గాంధీనగర్, నందుల పేట, కవిరాజా పార్క్ సమీపంలోని వినాయక ఎంటర్ప్రైజెస్ విత్తన దుకాణంలో మొదటగా జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం స్థానిక

▶ 2లో

అక్రమ నిర్మాణాలు, హోర్డింగుల కూల్చివేత

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ నుండి అనుమతి లేని నిర్మాణాలు, హోర్డింగ్‌ల కూల్చివేత గురువారం నుండి జిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం షెడ్యూల్ ప్రకారం కూల్చివేత చేపట్టామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నిర్దేశిత అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే పూర్తిగా తొలగిస్తారని అన్నారు. అరండల్‌పేట, బ్రాడీపేట, పట్టాభిపురం, శీలంవారి వీధి, భారత్‌పేట, ఏటి అగ్రహారం, లక్ష్మీపురం, పెద్దపలకలూరు, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్ రోడ్, ఉడా రోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం అనధికార నిర్మాణాలు, పార్కింగ్ రూమ్‌లు, ర్యాంప్‌లు, అదనపు ఫ్లోర్‌లు, గదులను కూల్చివేశారు. 57 హోర్డింగ్‌లను, బోర్డ్‌లను తొలగించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుందని, అవసరమైతే అదనపు జేసిబీలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని సిటి ప్లానర్‌ను ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు.

బ్రాడీపేటలో నిర్మాణంలో ఉన్న ఇంటిని తొలగిస్తున్న సిబ్బంది

దంచి కొట్టిన వాన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలో దంచి కొట్టిన వానతో సత్తెనపల్లి తడిసి ముద్దయింది. గత పది రోజుల నుండి చినుకు కూడా లేకపోవడంతో ఎండలు వేసవిని తలపించే విధంగా ఎండలు ఉండడంతో సత్తెన పల్లి పట్టణ ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో కురిసిన ఓ మోస్తారు వానతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. పిల్లలు, వృద్ధులు సేద తీరారు. చల్లటి గాలులు వీయడంతో ప్రజలంతా హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

అక్టోబర్‌లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. చేనేత రంగ పరిరక్షణకు11 రకాల రిజర్వేషన్లు అమలతోపాటు వాటిని ఉల్లంఘించిన పవర్‌లూమ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1-9 తరగతుల విద్యార్థులకు యూనిఫామ్‌గా చేనేత వస్త్రాలను వాడాలని రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు చట్టం చేశారని, అయితే మిల్లు వస్త్రాలను యూనిఫాముగా ఇస్తూ చేనేత వస్త్రాలిచ్చినట్లుగా దొంగ రికార్డు రాసి రూ.వేలకోట్ల అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన యారన్ సబ్సిడీ పావలా వడ్డీ రిబేటు క్రింద రూ.156 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఆ మొత్తం ఇవ్వకపోవడంతో సహకార సంఘాలు నాబార్డు నుండి తెచ్చిన అప్పులకు చక్రవడ్డీ వేయడంతో సహకార సంఘాలు దివాళా తీస్తున్నాయని అన్నారు. చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు చేస్తామన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ అనంత వెంకట్రావు, గౌరవ సలహాదారులు మున్నూరు భాస్కరయ్య, ఉపాధ్యక్షులు గద్దె చలమయ్య, కామర్తి రాజు, సహాయ కార్యదర్శులు డోకుపర్తి రామారావు, వాస గంగాధరరావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అనుముల లక్ష్మీశ్వర్‌రెడ్డి, రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పాల్గొన్నారు.

పల్నాడు కలెక్టర్ పాఠశాల దత్తత

(మొదటి పేజీ తరువాయి)

మీద కంటే విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించడం, ప్రతి విద్యార్థీ ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. వారంలో రెండుసార్లు డిప్యూటీ డీఈవో పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులను సమీక్షించాలన్నారు. కార్యక్రమంలో పలానడు డిఇఒ ఎల్.చంద్రకళ, డిప్యూటీ డిఇఒ సుభానీ పాల్గొన్నారు.

రూ.5.85 లక్షల వరి విత్తనాలు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ శాఖాధికారులు తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించారు. రాష్ట్రంలో విత్తన దుకాణాలకు అనుమతి పొంది తెలంగాణలో విక్రయించేందుకు సరఫరా చేస్తున్న రూ.5,85,300 విలువైన వరి విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తామని, విత్తనాలను నాణ్యతా పరీక్ష నిమిత్తం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ టెస్టింగ్‌కు సిఫార్సు చేశామని అధికారులు తెలిపారు. ఈ దుకాణం నుంచి సరఫరా అయ్యి తదుపరి అమ్మకాలు జరుపుతున్న పొన్నూరు పట్టణంలోని ఈనాడు సీడ్స్ శ్రీనివాస ట్రేడర్స్ విత్తనాల దుకాణాలపైనా ఏకకాలంలో తనిఖీలు నిర్వహించి అవే విత్తనాలకు సంబంధించిరూ.1,94,000 విలువ గల స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో గుంటూరు విజిలెన్స్ విభాగం నుండి వ్యవసాయ అధికారి సి.హెచ్ ఆదినారాయణ, ఇన్‌స్పెక్టర్లు కె.చంద్రశేఖర్, పి.శివాజీ, స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సీజన్లో డెల్టా ప్రాంతంలో ఎక్కువగా సాగవుతున్న వరిలో మేలు రకం విత్తనాలను రైతులకు అందించాలనే ఉద్దేశంతో అనుమతులు లేని విత్తనాలను విక్రయించే షాపులపై చర్యలకు ఉపక్రమించామని విజిలెన్సు జిల్లా అధికారి డి.సూర్య శ్రావణ్‌కుమార్ తెలిపారు.

బ్రెయిన్ డెడ్ వ్యక్తి అవయవదానం

బ్రెయిన్ డెడ్ అయిన బలరామకృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి చెందిన అవయవాలను దానం చేయడం ద్వారా ఏడుగురికి ప్రాణదానం చేశారు. గుంటూరు కృష్ణనగర్‌లో ఉంటున్న 59 ఏళ్ల కనగాల బలరామకష్ణ ఈనెల 3వ తేదీన స్థానిక గుజ్జనగుండ్ల నుండి పట్టాభిపురం వైపు సైకిల్‌పై వెళు తుండగా కారు ఢీకొని తలకు తీవ్ర గాయమైంది. ఆయన్ను స్థానిక ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స అందిస్తూ గురువారం బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అతని కుటుంబీకులకు ఈ విషయాన్ని చికిత్సను అందిస్తున్న న్యూరాలజి చీఫ్ డాక్టర్ కుమారవేల్ వివరించారు. డాక్టర్ల సూచనల మేరకు జీవన్ దాన్ ట్రస్ట్ ద్వారా అవయవదానం చేసేందుకు కుటుంబీకులు ముందుకొచ్చారు. ఏడుగురు వ్యక్తులకు శరీరంలోని ఏడు కీలక అవయావాలను పంపేందుకు ఆస్పత్రి నిర్వాహకులు గ్రీన్ ఛానల్ ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు జీవన్ దాన్ ట్రస్ట్ తరుపున గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ మట్టిలో కలిసి పోయే ఈ శరీరం మరో 10 మందికి ప్రాణాలు పోస్తుందని గ్రహించాలని అపోహలు వీడి ప్రతి ఒక్కరు జీవన్దాన్ లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. డాక్టర్ రాయపాటి మమత, కనగాల అనూష తదితరులు పాల్గొన్నారు.

కంపోస్ట్ తయారీకి ప్రజలు ముందుకు రావాలి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా ప్రతి ఇంటిలో, అపార్ట్మెంట్లలో హెూమ్ కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ తయారీ ప్రోత్సహిస్తామని, అందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో అపార్ట్మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులతో మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మొక్కలు నాటడం, తడిపొడి వ్యర్థాలను వేరు చయటం, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలను వివరించారు. అపార్ట్మెంట్లలో ప్రధానంగా హెూం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం చేయడానికి ముందుకు రావాలని, అందుకు ఐటిసి సహకారంతో తగిన అవగాహన కల్పిస్తాని చెప్పారు. కంపోస్ట్ తయారీ చేసే వారికి ఆస్తి పన్నులో రాయితీని అందించడానికి ప్రభుత్వంలో ప్రతిపాదన ఉందన్నారు. గుంటూరు నగరంలో కంపోస్ట్ తయారీ చేసే విధానాన్ని అపార్ట్‌మెంట్‌లు, ఇళ్ల వారీగా థర్డ్‌పార్టీల ద్వారా ఆడిట్ చేసి, బాగా చేసే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. త్వరలో కంపోస్ట్ తయారీపై వర్క్‌షాప్ నిర్వహిస్తా మన్నారు. సమావేశంలో ఐటిసి ఫినిష్ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధు పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగును గమనిస్తుండండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పత్తి పైరులో గులాబీ రంగు ఉధృతిని గమనించాలి అని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్ర అధికారి కె.వీరయ్య చౌదరి అన్నారు. గురువారం ప్రత్తిపాడు మండలం గొట్టిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీరయ్య చౌదరి మాట్లాడుతూ గొట్టిపాడు గ్రామంలో రైతులతో కలిసి పత్తి పంటలను పరిశీలించారు. పత్తి పంట 25-30 రోజుల దశలో ఉంది ప్రస్తుతం రసం పీల్చే పురుగులైన పెను బంక, తెల్ల దోమలు గమనించాలి అన్నారు. వీటికి ఎటువంటి పురుగు మందు అవసరం లేదని, పత్తి 40-45 రోజుల పంట దశలో లింగకర్షణ బుట్టలు 8-10 వరకు పొలంలో పెట్టుకొని గులాబీ రంగు ఉధృతిని గమనించాలి సూచించారు. ఎడిఎ మోహన్‌రావు మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్ ప్రాముఖ్యత, క్రాప్ ఇన్సురెన్స్ కార్డుల గురించి వివరించారు. వ్యవసాయ అధికారి సుగుణ బేగం, వి.హెచ్.ఎ షణ్ముఖరెడ్డి పాల్గొన్నారు.

చేనేతలను సన్మానించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - తెనాలిరూరల్

భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన నేతన్నలు అభిందనీయులని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెనాలిలోని టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు జీఎస్టి మినహాయింపు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ అధ్యక్షత వహించిన సభలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, ఖుద్దూస్, పంచుమర్తి భాస్కర్, హేమంత్, సాంబశివరావు, బాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్వరలో ఆదరణ-3 పథకం

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధి చేకూరుతుందని చెప్పారు. బీసీల సంక్షేమానికి బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించామని, దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామని అన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని, బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించామని, మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించామని, వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నామని, రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు బీసీలకు ఖర్చుచేస్తామని వివరించారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతామన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సేవా కార్యక్రమాలు, ఎన్నికల్లో గెలుపు, వివిధ పదవుల్లో ఇక్కడివారికి ఇచ్చిన ప్రాధాన్యాలను ప్రస్తావించారు.

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను తాను నేరుగా చూశానని, దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమించి అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారని చెప్పారు. యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు చూశానని, వారిని దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెబితే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో దత్తత తీసుకుంటున్నట్లు చెప్పానని అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్ వంటివన్నీ అవసరమని తెలిపారు. తాను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నానని, ఎక్కడైనా పెళ్లికి వెళ్తే మంగళగిరి చేనేత చీరనే కానుకగా ఇస్తున్నామని, ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు కూడా మంగళగిరి చేనేత శాలువానే ఇస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయిందని, ఒకే ఒక్క షాపులో అదే రంగు చీర 98 మంది కొన్నారని చెప్పారు. మంగళగిరిని తమ గుండెల్లో పెట్టుకున్నామని, ఇక్కడొక్కచోటే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక నగరంపాలెం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసులో అసిస్టెంట్ మేనేజర్ కామర్తి శ్రీధర్ (33) గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఆఫీసు ఇన్కమ్ టాక్స్ ఆఫీసుకు చెందిన రిక్రియేషన్ హాలులోని ఒక గది లోనికి వెళ్లి ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పులే దీనికికారణమని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. నగరంపాలెం ఎస్.ఐ.ప్రసన్నకుమార్ కేసు నమోదు చేశారు.

పెరిగిన ట్రాఫిక్ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సిగ్నల్ పాయింట్‌లో కూడా రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. మరోవైపు శంకర్ విలాస్ పాత బ్రిడ్జిని తొలగించే పనులు శనివారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీసు అధికారులు పలు మళ్లింపులు పెంచారు. శనివారం నుంచి ట్రాఫిక్ మళ్లింపులు ప్రారంభం అవుతాయని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు.

రేపటి నుంచి మళ్లింపులు ఇలా

అమరావతి రోడ్డు నుంచి వచ్చే వాహనాలు చిల్లీస్ పాయింట్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు గుండా కలెక్టర్ ఆఫీసు రోడ్డులోకి వెళ్లాలి. లాడ్జి సెంటర్ నుంచి కార్లు, ఆటోలు, టూ వీలర్లు అరండల్‌పేట, పొట్టిశ్రీరాములు నగర్, డొంకరోడ్డు మీదుగా మార్కెట్, బస్టాండ్ వైపు వెళ్లాలి. లేదా బ్రాడీపేట కంకర గుంట ఫ్లైవోవర్ మీదుగా ప్రయాణించాలి. తిరుగు ప్రయాణం కూడా ఇదే మార్గంలో రావాలి. మార్కెట్ సెంటర్ నుంచి వచ్చే వాహనాలు ట్రావెలర్స్ బంగ్లా నుంచి స్కూలు, కాలేజి బస్సులతో పాటు ఇతర వాహనాలు మొత్తం కంకరగుంట బ్రిడ్జి మీదుగా టూ టవున్‌లోకి రావాలి. కోబాల్ట్‌పేట, కష్ణానగర్, చంద్రమౌళినగర్, బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం ప్రాంతాల నుంచి మార్కెట్ వైపు వెళ్లే వాహనాలు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ రోడ్ బ్రాడీపేట 18 లైన్, కంకరగుంట అండర్‌పాస్, కలెక్టర్ ఆఫీస్ రోడ్ రమేష్ హాస్పిటల్ మార్గంలో వెళ్లాలి. పట్టాభిపురం నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే వారు కూడా కంకరగుంట ఫ్లైవోవర్ మీదుగా ట్రావెలర్స్ బంగ్లా, మహిళా కళాశాల, పల్లవి థియేటర్ మార్గాన్ని వినియోగించుకోవాలన్నారు. లాడ్జి సెంటర్ నుంచి బస్టాండ్‌కు వెళ్లాల్సిన వాహనాలు చిల్లీస్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఆటోనగర్ మీదుగా వెళ్లాలి లేదా కంకరగుంట ఫ్లైవోవర్ మార్గాలను వినియోగించాలని ఎస్పీ సూచించారు.

పెదపలకలూరులో తల్లిపాలవారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పెదపలకలూరులోని ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పిహెచ్‌సి డాక్టర్ పి.వరప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.శ్రీదేవి, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు హాజరయ్యారు. డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ పుట్టిన గంటలోపు పట్టించాలని, తల్లిపాలు ఆరు నెలల వరకూ ఇవ్వాలని చెప్పారు. పి.శైలజ మాట్లాడుతూ రక్తహీనత గురించి వివరించి, అందరూ ఆకు కూరులు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆకుకూర విత్తనాలు పంపిణీ చేశారు.

గడ్డి మందు తాగి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఫిరంగిపురం

లక్ష్మీ నరసమ్మ (ఫైల్)

మండలంలోని బేత పూడి గ్రామానికి చెందిన మహిళ ఆరోగ్య సమస్యల నేపథ్యం లో గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బేత పూడి గ్రామం దాసుల కాలనీలో నివసించే దారా లక్ష్మీ నరసమ్మ మహిళ (48) కొంతకాలంగా జ్వరంతో బాధపడుతోంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఇటీవల ఆమె తీవ్ర అస్వస్థతకు గురైంది. మానసిక వేదనకు గురైన లక్ష్మీనరసమ్మ ఈనెల 3వ తేదీ ఆదివారం అర్ధరాత్రి గడ్డి మందు తాగింది. ఆమె తండ్రి, సోదరుడు వెంటనే స్పందించి గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ గురువారం ఆమె మృతి చెందారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

ఇంటి అద్దె అడిగినందుకు దాడి

ప్రజాశక్తి - తెనాలి

ఇంటి అద్దె చెల్లించనందుకు ఇంటిని ఖాళీ చేయించిన యజమాని కుటుంబసభ్యులపై దాడి చేసిన ఘటనలో పోలీసులు కేసునమోదు చేశారు. స్థానిక బాలాజీరావుపేటకు చెందిన రామారావు తన ఇంటి కిందిపోర్షన్‌ను ఓ కుటుంబానికి అద్దెకు ఇచ్చాడు. వారు అద్దె చెల్లించక పోతుండడంతో ఖాళీ చేయించాడు. ఆ సమయంలో అద్దెతో పాటు కరెంటు బిల్లు చెల్లించ లేదు. అద్దె, కరెంటు బిల్లు చెల్లించమని ఫోనులో అడగడంతో గౌసియా షకీలా, మౌలాలి మరి కొందరు రామారావు ఇంటికి వచ్చి అతనిపై అతని భార్య, కొడుకుపై దాడి చేసి గాయపర్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు త్రీటౌన్ ఎఐ కరిముల్లా తెలిపారు.

ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని

ప్రజాశక్తి - వినుకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విదానాలపై అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పిలుపునిచ్చారు. వినుకొండలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వర ప్రసాద్ అధ్యక్షత గురువారం జరిగిన పల్నాడు జిల్లా సిపిఐ మహాసభలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. అదానీ, అంబానీకి దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం దేశంలో హిందువులకు,క్రైస్తవులకు ముస్లింలకు మధ్య విభేదాలు సృష్టించి తమ మనుగడను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుంది అన్నారు. బీజేపీ రైతులు, మహిళలు, కార్మికులు, సామాన్య ప్రజలను మోసం చేస్తోందన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కారు పని చేస్తోందని ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు గత ఏడాది పాలనలో రూ.లక్ష 70వేల కోట్లు అప్పులు చేసారని రాజదాని నిర్మాణానికి మరో రూ.30వేల కోట్లు అప్పులు తెచ్చారని రాజదాని నిర్మాణానికి అవ సరం లేక పోయిన 40వేల ఎకరాలు కావాలని రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని రాజకీయ చైతన్యానికి ,మత సామరస్యా నికి ప్రతీకగా నిలిచిన వినుకొండలో పులుపుల వెంకటశివయ్య మార్భిజాన్ని విస్తరింప చేసారని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై వినుకొండ నుండి పోరాటాలకు సిద్ధం కావాలని ముప్పాళ్ళ పిలుపు నిచారు. మాజీ ఎం ఎల్ సి జెల్లి విల్సన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు. సభలో సీఆర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ చెన్నకేశవరావు, బాపట్ల జిల్లా కార్యదర్శి సింగర కొండ , పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, ఉలవలపూడి రాము, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు పాల్గొన్నారు.

నివాసాల పైకి దూసుకెళ్లిన కారు

ఎయిర్ బెలూన్స్ తెరచుకోవడంతో తప్పిన ప్రాణ నష్టం

ప్రమాదానికి గురైన కారు

చెట్టును ఢీకొన్న కారు

ప్రజాశక్తి- తాడేపల్లి

బుధవారం అర్ధరాత్రి ఓ కారు అతివేగంగా వస్తూ భరత మాత సెంటర్, ఆల్ఫా హోటల్ వద్ద, నివాస ప్రాంతాల వద్ద చెట్టును ఢీ కొట్టింది. కారులో నలుగురు యువకులు మద్యం సేవించారని తెలిపారు. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రాణ నష్టం తప్పింది. అర్ధరాత్రి జనసంచారం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. సంఘటన పగలు జరిగి ఉంటే, నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో భారీప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు భావిస్తున్నారు. తాడేపల్లి పోలీసులు జరిగిన సంఘటనపై విచారిస్తున్నారు.

చెట్లపొదల్లో వృద్ధురాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చెట్ల పొదలో పడిఉన్న వృద్ధురాలు

మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మరోమారు తన మానవత్వాన్ని చాటు కున్నారు. చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని జాతీయ రహదారి వెంబడి చెట్ల పొదల్లో గాయాలతో పడి ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధురాలిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. వృద్ధురాలు మాట్లాడలేక పోవడంతో వివరాలు తెలియరాలేదు. ఆమె వివరాలు, చిరునామా తెలిసిన వారు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ వెంకట్ కోరారు. వివరాలకు 86888 31363, 86888 31360, 86888 31349లలో సంప్రదించాలని ఆయన కోరారు.

మహిళ అదశ్యంపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

కుమార్తెతో సహా తల్లి అదృశ్యమైన ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక హడ్కో కాలనీకి చెందిన 36 ఏళ్ళ దివ్య తన ఏడేళ్ల కుమార్తెతో కలసి బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించగా వన్ టౌన్ పోలీసులు కేసు గురువారం నమోదు చేశారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
E.P.No.80/2022 in O.S.No.435/2018

Between:
Bommisetty Lakshmi Suneetha. ...D.Hr
And
Vakkalagadda Nageswara Rao. ...J.Dr

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు **ది.20-08-2025**కి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గోనదలచిన వారు **ది.20-08-2025న ఉ.గం.10-30ని.**లకు పైకోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. వేలం షరతులు ఇతర వివరాలకు కోర్టు నాజర్‌గారిని సంప్రదించగలరు.

Schedule: Guntur Dt, Prathipadu Sub Dt, Kornepadu Sivaru, Pulladigunta Grama Panchayath Area, Kornepadu(V) D.No.448, an extent of Ac.7.13 cents, D.No.449/C an extent of Ac.2.24 cents in total an extent of Ac.9.37 cents out of which an extent of Ac.0.25 cents or 1210 square yards of site is being bounded by:**East:**Property of Vakkalagadda Nageswara Rao (JDr),**South:** Property of Kondaveeti Srinivasa Rao, Kondaveeti Siva Kumari,**West:** Property of Uppaturi Ayyanna, **North:**Property of Narra Seetha Ramaiah, Within these boundaries an extent of Ac.0.25 cents or 1210square yards of land therein. **Note:No encumbrances.**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
మార్కెట్ విలువ : 33,88,000/-
డి.హెచ్.ఆర్. విలువ: 14,28,571/-
అమీనా విలువ:22,50,000/-
వేలం తేది:20-08-2025
ఫర్ ధర్ హియరింగ్:28-08-2025

పి. స్వామి, బి. రమేష్, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 93466 22636

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ కాపురస్తులు ఎద్దులదొడ్డి విజయ్ కుమార్ వురఫ్ విజయ్ తండ్రి ఎద్దులదొడ్డి శివరామకృష్ణకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఎద్దులదొడ్డి పపన్ శివ నాగ సాయి కృష్ణ మైనరైనందున గార్డియన్ గా ఉండి నా కుమారుడు శివనాగసాయికృష్ణ పేరుతో ది.09-05-2019వ తేదీన దఖలు దస్తావేజు సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో. 2733/2019 గా రిజిస్టరు కాబడిన సత్తెనపల్లి గ్రామ డి.నెం. 188లో చ.గ. 56.22లు స్థలము అందులో ఉన్న ఇంటికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజులు తీసుకొని ది. 28-07-2025 న సత్తెనపల్లి పట్టణంలోని ఆర్.టి.సి. బస్టాండ్ వద్ద నుండి ఎన్.జి.ఓ.హోమ్ సెంటర్లో జిరాక్స్ తీయించు కొనుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో దస్తావేజులు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియ పరచగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
ఎద్దుల దొడ్డి విజయ్ కుమార్
తండ్రి శివరామకృష్ణ
సత్తెనపల్లి పల్నాడు జిల్లా
సెల్ నెం **9985964696**

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండల పరిధిలోని ఎనికెపాడు గ్రామానికి చెందిన చిలక మౌనిక (25) గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందారు. ఈ మేరకు ఆమె తండ్రి కనక రత్నం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. తన కూతురు చిలక మౌనిక భర్త నాగ రాజు, అతని తల్లి వేధింపులు తట్టుకోలేక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. వెంటనే ఆమెను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారనీ, గురువారం పరిస్థితి విషమించి మరణిం చిందని తెలిపారు. మౌనికను తన భర్త కొట్టడంతో ఆవేదన చెంది ఇంట్లో ఉన్న పురుగుమందు తాగిందన్నారు.

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, GUNTUR,
O.S. NO. 445/2020

Between :
Chaitanya Godavari Grameena Bank, rep by it's Branch manager, Launchestes Road, Guntur .... Plaintiff
AND
1) Vadapalli Mahesh
2) Vadapalli Lakshmi .... Defendants

To,
D1 : Vadapalli Mahesh, S/o Satyanarayana,
D2 : Vadapalli Lakshmi W/o Satyanarayana,
both are resident of D.No. 19-7-265, Near Kondaveedu Public School, Sangadigunta, Guntur City, with in the jurisdiction of this thourable court.

NOTICE

పై నెంబరు దావాను వాది అయిన బ్యాంకువారు ప్రతివాదులు అయిన మీ నుండి బిజినెస్‌లోను పొందకోరుతూ దాఖలు చేయగా ఇందుపై మీకు అనేక మారులు నోటీసులు కోర్టు నుండి పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజయునది ఏమనగా పై నెంబరు దావా ది. 22-8-2025నకు వాయిదా అయివున్నది. కనుక ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పైన చూపిన కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలను తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(బై ది ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)
వాయిదాతేది : 22-8-2025

గుంటూరు శేషుమోహన్,
వాది తరపు అడ్వకేటు, 2/10 బ్రాడీపేట,
గుంటూరు. సెల్ : 9177566566

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.400/2025 ఇన్ ఒ.యస్.నెం.276/2015

బిట్వీన్:
మేదరమెట్ల నాగభూషణం వగైరా ....పిటీషనరు/వాదులు
మరియు
మేదరమెట్ల సోమయ్య వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
14వ రెస్పాండెంటు : మేదరమెట్ల శ్రీకాంత్, తండ్రి. లేటు సోమయ్య, 5వలైను నాయుడు పేట, కొరిటెపాటు, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావా లోని ఐ.ఎ.నెం.400/2025 పిటీషనులో 14వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.22-08-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:22-08-2025

మల్లెల కృష్ణ కిషోర్,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,
గుంటూరు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL -cum- V ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
M.V.O.P.NO. 03 OF 2024

1. Pokuru Naveen Kumar,
2. Pokuru Rambabu,
3. Pokuru Mohan Krishna, ...Petitioners

Vs

1. K.Srinivasa Rao, (Driver)
2. Thota Siva Nageswara Rao (Owner)
3. M/S. The New India, Assurance CO.LTD rep Its Divisional Manager,Tirupati. ...Respondents

NOTICE TO RESPONDENT NO.2.

Thota Siva Nageswara Rao, S/o. Subba Rao Thota, Hindu,Owner of Lorry No.AP 39 TS 2799, residing at D.No. 19-7-238/C,L.R.Colony Road, Sangadigunta, Guntur.

Sir,

Please, TAKE NOTICE that the Accident O.P. was filed by the Petitioners for Rs. 20,00,000/-and the same has been posted on 25-08-2025 for your appearance. Please attend on that day before the above said court by 10.30 a.m., and file your objections if any. Otherwise the matter will be decided exparte.

Hearing Date. 25-08-2025.

Sd/-V. SUDHAKAR
Advocate for Petitioners

CHANGE OF NAME

I, **ESWAR REDDY PAMULAPATI / EESWARAREDDY,** S/o. SAMBI REDDY, R/o Door No: 4-15, Pedaparimi Village, Thulluru Mandal, Guntur District. My name was mentioned in my Son's Aadhaar Card No. 9830 97191113 as **EESWARAREDDY and ESWAR REDDY PAMULAPATI** mentioned in My Son's passport (No: M9591795). I declare that above mentioned two names person is one only i.e. me only.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, బేతపూడి గ్రామం, నియర్ వాటర్ ట్యాంక్, డోర్ నెం 6-193 నివాసి అయిన కోలపల్లి వీర రాఘవయ్య గారి కుమారుడు అయిన కోలపల్లి రవి శంకర్ గారి ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన కోలపల్లి రవి శంకర్ గారు నీలి వీరబ్రహ్మం గారి వద్ద నుంచి ది.18-03-2021 తేదిన S.R.O. మంగళగిరి నందు ఒక విక్రయ దస్తావేజు ద్వారా రిజిస్టర్ చేసుకున్నాము. సదరు విక్రయ దస్తావేజు రిజిస్టర్ నెం 2224/2021 తేది.18-03-2021 న రిజిస్టర్ అయినది.

నీలి వీరబ్రహ్మం గారికి నందం సాంబశివరావు గారి వద్ద నుంచి ది. 14-07-2017 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 5109/2017, SRO మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

నందం సాంబశివరావు గారికి వెనిగళ్ళ పద్మ గారి వద్ద నుంచి ది.31-01-2012 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 819/2012, SRO మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

వెనిగళ్ళ పద్మ గారికి రామనాధం భాస్కర రావు గారి వద్ద నుంచి ది.01-10-2011 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 8048/2011, SRO మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

రామనాధం భాస్కర రావు గారికి పంది జగన్ మోహన్ రావు, పంది శ్రీనివాస రావు గార్ల వద్ద నుంచి ది.14-05-2009 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 2228/2009, SRO మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

పంది జగన్ మోహన్ రావు, పంది శ్రీనివాస రావు గార్లకి వారి తల్లి అయిన పంది కృష్ణ వేణి గారి వద్ద నుంచి ది.07-12-2002 న దఖలు సెటిల్మెంట్ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 6979/2002, SRO మంగళగిరి నందు రిజిస్టర్ అయినది. పంది సూర్య ప్రకాశరావు గారికి సదరు షాపు పూర్వీకుల వలన సంక్రమించినది.

సదరు ఆస్థి వివరాలు గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపల్, మంగళగిరి తాలుకు 8 వ వార్డ్, డోర్ నెం 8- 704, అసిస్మెంట్ నెం 12528, సర్వే నెం 245 లో చ.గ. 16.6 లు లేక చ.మీ. 13.94 ర్లు మాత్రమే.

తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. సదరు స్థలములో రేకుల షెడ్డు షాపు నిర్మాణం చేసియున్నాడు. సదరు షాపుకి పన్ను పేరు మార్పు కొరకు శ్రీమంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, కమిషనర్ వారికీ అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు ఇల్లుకి గల పాత ఇంటి పన్ను నెం 1023010937 గా కలదు. ప్రస్తుతం పన్నులో వున్న పేరు పంది సూర్య ప్రకాశరావు కలదు, సదరు పేరు తీసివేసి కొత్తగా నా క్లయింట్ కోలపల్లి రవి శంకర్ యొక్క ఇంటి పన్ను పేరు మార్చుకొనుటకు గాను డాక్యుమెంట్ అడిగియున్నారు. పంది సూర్య ప్రకాశరావు నకు ఏ విధమైన డాక్యుమెంట్ లేదు అని కార్పొరేషన్ వారు పేపర్ ప్రకటన కోరిన పిమ్మట ఈ బహిరంగ ప్రకటన వేయుచున్నాము.

ఈ ఆస్థి గురించి ఎవరికైన ఏ విధమైన క్లెయిమ్లు గాని, అభ్యంతరములు వగైరాలు గాని, వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగ శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారికి గాని, మరియు ఈ క్రింది అడ్రస్ కు లికిత పుర్వంగా తెలియజేయ వలసిందిగా కోరటమైనది.

గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల షెడ్యూల్ ఆస్తి నిష్చేచి ఆస్తిగా భావించి నా క్లయింట్ పంది సూర్య ప్రకాశరావు నకు అను నా క్లయింట్ యొక్క పేరును మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్ను రికార్డ్స్ నమోదు చేయబడును అని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

మంగళగిరి,
తారీఖు : 07-08-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

ప్రతి శనివారం చేనేత వస్త్రాలు ధరించండి

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్ర ప్రదర్శనలో పల్నాడు కలెక్టర్

హస్తకళలను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ

చేనేత వస్త్రాలను పరిశీలిస్తూ ...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి శనివారం తప్పనిసరిగా చేనేత వస్త్రాలు ధరించాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. చేనేత కళాకారులకు ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో 2,160 చేనేత కార్మికులు ప్రతినెలా పింఛన్లు పొందుతున్నారన్నారు. మగ్గం ఉన్న వారికి 200 యూనిట్లు, మర మగ్గం ఉన్నవారికి 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. వర్కింగ్ క్యాపిటల్ ఫైనాన్స్, ముద్రయోజన వంటి పథకాల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. దశాబ్దాలుగా చేనేత రంగంలో సేవలు అందిస్తున్న పలువురిని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి స్థానిక టౌన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత ఎక్స్ పోను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత - వస్త్ర అధికారి రాఘవరావు, ఆర్డీఓ కె.మధులత, తహశీల్దార్ కె.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారతీయ సాంస్కృతిక వారసత్వానికి చేనేత వస్త్రాలు ప్రతీక అనీ, చేనేత వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా పేరు గడించాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి ఫణిదం చేనేత సహకార సంఘంలో గురువారం నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత వేలాది మందికీ ఉపాధి కల్పిస్తున్న రంగం చేనేత రంగమనీ, కూటమి ప్రభుత్వం చేనేత రంగాన్ని అందుకునేందుకు కృషి చేస్తోందని అన్నారు. సొసైటీ ఎదురుగా ఉన్న చేనేత కార్మికుల కాలనీలో సర్వే నెంబరు 220-1, 220-2కు బదులు 106 సర్వే నెంబరు చూపిస్తుందనీ దీనివలన ఇళ్ల రిజిస్ట్రేషన్ కావటంలేదనీ, 400 కేవీ విద్యుత్ కేంద్రం ఎదురుగా వున్న అద్దంకం మిల్లు సమీపంలో ఉన్న రెండెకరాల 20సెంట్ల సొసైటీ స్థలం ఆక్రమణలకు గురౌతోందని చేనేత కార్మికులకు ఇంటి నిర్మాణాలకు ఇవ్వాలని ఫణిదం చేనేత సొసైటీ అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫణిదం చేనేత సహకార సంఘం సిబ్బంది. పాలకవర్గ సభ్యులు చేనేత కార్మికులు ఏడుకొండలు, మహేశ్వరరావు, శ్రీనివాస రావు, దిబ్బయ్య, బాబురాజు, చంద్రం, ఏసురత్నం 31వార్డు కౌన్సిలర్ మేరీగ్రేస్, టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి యెలినేడి రామస్వామి టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేనేత వృత్తిలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పెద్దలను గ్రామస్తులు సన్మానించి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఆర్. జగ్గారావు, ఈపూరు సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, జాస్తి బుచ్చారావు,దండే కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

చేనేతల నేస్తం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని చేనేతలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేనేతల ఉన్నతిని దృష్టిలో పెట్టుకొని అందించిన విద్యుత్తు రాయితీలు, జీఎస్టీ ఎత్తివేతపై మండలం పరిధిలోని కొత్తూరు గ్రామ చేనేత కార్మికుల హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి చేనేత కుటుంబానికి ఉపయోగ పడేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఎప్పటినుంచో ఉన్న జీఎస్టీ సమస్యను పరిష్కరించి., చేనేత ఉత్పత్తులకు ఉపశమనం కల్పించారన్నారు. తద్వారా అన్ని వర్గాల ప్రజలకు కొనుగోలు శక్తి.., చేనేతలకు ఉపాధి మెరుగు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంత్యోదయ వర్గాల్లో చేనేతలకు సైతం అధిక ప్రాధాన్యత ఇచ్చిన చంద్రబాబు రుణపడి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వజ్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటేశ్వర నాయక్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పని చేయని ఫోన్లు చూపుతున్న అంగన్‌వాడీలు

ఫోన్లు అప్పగించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం గురజాల ప్రాజెక్టులో పని చేయని ఫోన్లను అంగన్వాడీలు ప్రాజెక్ట్ కార్యాలయంలో అప్పగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు పని చేయని ఫోన్లు మార్చమని, 5జితో కూడిన ట్యాబులు ఇవ్వాలని, విన్నవించి నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఈనెల 4వ తేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పని చేయని ఫోన్లు ఈరోజు గురజాల ప్రాజెక్టు అధికారులకు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించక పోగా అంగన్వాడీలపై నిర్బంధాన్ని కొనసాగిస్తోందని అన్నారు. దీనిలో భాగంగానే అధికారులు ఆన్‌లైన్ వర్కు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, యూనియన్ ఊరుకోదని ఆమె హెచ్చరించారు. 5జి ట్యాబులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, సమ్మెకాలపు డిమాండ్లను వెంట నే అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ని అమలు చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్స రాలకు పెంచాలని, నాణ్యమైన పౌష్టికాహారం పంపిణీ చేయాలని, ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని తమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు దేవకుమారి, రత్న, నాగకుమారి, నాగమణి, శేషారత్నం, నాగలక్ష్మి సిఐటియు నాయకులు టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయాలు

మూడు దుకాణాలపై కేసులు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం సమీపంలోని మూడు కూల్‌డ్రింక్ షాపులపై లీగల్ మెట్రాలజీ శాఖాధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ జాన్‌సైదా విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తనిఖీల్లో మూడు షాపుల్లో ఎమ్మార్పీకి మించి ధరలకు కూల్‌డ్రింక్స్‌ను విక్రయిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో సంబంధిత షాపు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎమ్మార్పీకి మించి ధరలకు ఉత్పత్తులు విక్రయించడమంటే వినియోగదారులను మోసం చేయడమేనన్నారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామనీ ఆయన హెచ్చరించారు.

నిండుకుండలా మంచినీటి చెరువు

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలంలోని పారిశ్రామికవాడ గణపవరం మంచి నీటి చెరువు నిండుకుండని తలపిస్తోంది. మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, మాజీ సర్పంచి వలేటి హిమవంతరావు సాగర్ కాలువ ద్వారా నీటిని తరలించి అధికారుల ద్వారా మంచి నీటి చెరువును నింపారు. గురువారం చెరువును సందర్శించిన హిమవంతరావు చెరువు నిండేలా సహకరించిన అధికారులకు తలు తెలిపారు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు 6 నెలల పాటు గ్రామస్థుల అవసరాలకు సరిపోతుందని ఆయన వివరించారు. హిమవంతరావు వెంట మాజీ సర్పంచి పెనుమూలి జాను బాబు, తూబాటి శ్రీనివాసరావు ఉన్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి-ఈపూరు

అంతర పంటల సాగుతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ఏవో ఆర్ రామారావు అన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో మూడు రోజులుగా వ్యవసాయ ఉద్యాన సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకులు సైదయ్య మాట్లాడుతూ మిరప పంటలో అంతర పంటలుగా ఉల్లి, బంతి, కొత్తిమీర, ముల్లంగి, సజ్జ వేయాలన్నారు. ఈ విధానంలో మిరప పంటకు ఆశించే తామర పురుగు, రసం పీల్చే పురుగులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో డివిజన్ మాస్టర్ ట్రైనర్లు తిరుపతిరావు, శివలక్ష్మి యూనిటీ ఇన్‌చార్జిలు ఆంజనేయులు, హనుమంతురావు, లక్ష్మీ దుర్గ మోడల్ మేకర్స్ భాస్కరరావు, ప్రకాషరావు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం

పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి కంచి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు పలనాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పల్నాడు జిల్లావ్యాప్తంగా హాజరైన కాలేజి ప్రధానోపాధ్యా యులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం-మానవ మనుగడకు హానికరం అన్నారు. యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులూ అవగాహన కలిగి ఉండాలలన్నారు. 15 నుంచి 30 సంవత్సరాల యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను వినియోగించిన లేదా విక్రయించిన సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికల మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్ గురించి వివరించారు. అత్యవసర సమయంలో మహిళల శక్తి ఎస్ఓఎస్‌యాప్ వినియోగం గురించి తెలియజేశారు. శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ ఉపయోగాలను వివరించారు. బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ గురించి ఎస్ఓఎస్ యాప్ ద్వార తెలియపర్చవచ్చని తెలిపారు. శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం శక్తి బృందాలు స్కూలు, కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు ఆగస్టు మొత్తం ఎన్ఫోర్ మెంట్ డ్రైవ్‌లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హైస్పీడ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించరాదని తెలిపారు. ప్రమాదాలు జరిగి చనిపోతున్న వారిలో ఎక్కువ మంది హెల్మెట్ వాడకపోవడమే అని తెలిపారు. అనంతరం కాలేజి ప్రధానోపాధ్యాయులతో కలిసి పోలీసు అధికారులు డ్రగ్స్ వద్దుబ్రో ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జే.వి.సంతోష్, మహిళా పోలీస్ స్టేషన్, నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి ఎం.వెంకటరమణ, శక్తిటీం మహిళా ఎస్సైలు, సిబ్బంది, పల్నాడు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ డి.సునీత, డిఇఇఓ ఎం.నీలావతిదేవి జిల్లాలోని కళాశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

11న పోపూరి రామారావు 6వ వర్ధంతి

ప్రజాశక్తి - యడ్లపాడు

పోపూరి రామారావు ఆరవ వర్ధంతిసభ సోమవారం ఉదయం 10గంటలకు పిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తా రనీ, ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు కామ్రేడ్ వై.కేశవరావు, ప్రముఖ లాయర్ చెరుకూరి సత్యనారాయణ పాల్గొంటారని మండల కార్యదర్శి జరుగుల శంకర్రావు, కల్లూరి రామారావు, బందెల పీటర్, ఆలోకం సుబ్బారావు తెలిపారు. పోపూరి రామారావు గురించి వై కేశవరావు స్మారా కోపన్యాసం చేస్తారని తెలి పారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు హాజరు కావాలని తెలియజేశారు.

13న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి - మాచర్ల

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 13వ తేదీన జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఎన్నిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎన్నిక గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియపరిచారు.

జావెలిన్ త్రోలో బోళానాథ్‌కు తృతీయ స్థానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తృతీయ స్థానం కైవసం చేసుకున్న బోళానాథ్

అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన గుంటూరు జిల్లా స్థాయి జావలిన్ త్రో అండర్ 16 విభాగంలో మోడరన్ స్టెల్లార్ విద్యార్థి బోళానాథ్ 29.25 మీటర్ల విభాగంలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడని ఆ స్కూల్ ఫౌండర్, సంస్థల అధినేత చేబ్రోలు మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన మెన్స్ విభాగంలోనూ యు.నవీన్‌కుమార్ 42 మీటర్ల విభాగంలోనూ తృతీయ స్థానం పొందారని ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను విజేతలను చేబ్రోలు మహేష్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ప్రసూన, పీఈటి నవీన్‌కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

కాజా, చినకాకాని గ్రామపంచాయతీల సచివాలయ అధికారులకు మెమోరాండం అందజేస్తున్న ఐక్యప్రజావేదిక నాయకులు, నులకపేటలో ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై మరిన్ని భారాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్మార్ట్ మీటర్లతో పేదలపై మరిన్ని భారాలు పడతాయని ఐక్యప్రజావేదిక నాయకులు తెలిపారు. మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ ఐక్యప్రజావేదిక ఆధ్వర్యంలో కాజా, చినకాకాని గ్రామపంచాయతీల వద్ద గురువారం ఆందోళన నిర్వహించి సచివాలయ అధికారులకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తాం అని చెప్పి నేడు సర్దుబాటు చార్జీల పేరుతో 28 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని ఎద్దేవా చేశారు. అధికారంలో లేనప్పుడు ప్రజలకు నష్టదాయకం చేసే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అన్ని చెప్పిన కూటమి నాయకులు నేడు ఈ స్మార్ట్ మీటర్లు ఎవరి లాభాల కోసం పెట్టిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఈమని అప్పారావు, వుద్దంటి దుర్గారావు, భీమిరెడ్డి కోటేశ్వరి, మారెళ్ళ అంజిరెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, కే.శ్రీనివాసు, సింహాద్రి సుమ, కాజా శంకర్రావు, ప్రకాశరావు, టి.బ్రహ్మయ్య, జ్యోతి, అప్పారావు, కె.గోపాలరెడ్డి, పున్నయ్య అరుణ, గాదె గోపాలరెడ్డి, సత్తిమారెడ్డి బ్రహ్మారెడ్డి, సాగర్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి

స్మార్ట్ మీటర్ల వల్ల పేదలపై మరిన్ని భారాలు మోపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయాన్ని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మండిపడ్డారు. స్మార్ట్ మీటర్ల వలన పేదలకు మరింత భారాలు పడటమే కాకుండా గుదిబండ లాగా ఈ మీటర్లు ఉంటాయని ఆయన ఆందోళ న వ్యక్తం చేశారు. గురువారం నులకపేట సెంటర్లోని మున్సిపల్ కార్మికుల మచ్చుల పాయింట్ల వద్ద జరిగిన గ్రూప్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ సంతోషం, నాగేశ్వరరావు, బాలయ్య, రాంబాబు, మదర్ నారాయణ, అనూష, సువార్త తదితరులు పాల్గొన్నారు.

నాడు స్మార్ట్ మీటర్లు వద్దన్నారు.. నేడు బిగిస్తున్నారు

నాడు ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని పిలుపునిచ్చిన మంత్రినారా లోకేష్ నేడు స్మార్ట్ మీటర్లు ఎలా బిగిస్తారు అని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. గురువారం స్థాని బోసు బొమ్మ సెంటర్, కేఎల్‌రావు కాలనీ ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజా వేదిక ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తామని ఆయా ప్రాంతాల్లో ప్రజలు నాయకులు ముందు తమ అభిప్రాయాలు వెల్లడించారు. మరి కొన్ని చోట్ల తమ ప్రమేయం లేకుండానే, తమకు తెలియకుండానే మీటర్లు బిగించి వెళ్ళారని వాపోయారు. మీటర్లు బిగించిన చోట గతం కంటే బిల్లులు అధికంగా వస్తున్నాయని బాధితులు చెప్పారు. వీటికి వ్యతిరేకంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.సుబ్బారెడ్డి, డి.విజయబాబు, కె.మేరీ, ఎండి బాజ్జీ, జి.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని తాడికొండ మండల రైతు సంఘం నాయకులు చింతల భాస్కర రావు అన్నారు. గురువారం తాడికొండలోని విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఏఈ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని, 2787 వేల కోట్ల రూపాయలు ప్రజల నుండి బలవంతంగా వసూలు చేసే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వెంబడి రామారావు జోషి బాణావత్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని, ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి మార్పుల వెంగళరెడ్డి, సిహెచ్ సాంబశివరావు తదితరులు గ్రామ సచివాలయ అధికారులకు అర్జీ అందజేశారు.

తాడేపల్లిలోని బోసుబొమ్మ సెంటర్, కేఎల్‌రావు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, తాడికొండ, తక్కెళ్లపాడులో అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్న నాయకులు

ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ వి.లక్ష్మీపతిరావు

క్విట్ ఇండియా ఉద్యమ అమరుల సంస్మరణ ర్యాలీ ట్రయల్ రన్

ప్రజాశక్తి - తెనాలి

ఈనెల 12న క్విట్ ఇండియా ఉద్యమ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించాల్సిన ర్యాలీ ట్రయల్ రన్ పట్టణంలో గురువారం నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి అమరుల స్థూపాలున్న రణరంగ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కమిషనర్ వి.లక్ష్మీపతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన ఏడుగురి స్థూపాల వద్ద నివాళి కార్యక్రమం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు, మేనేజర్ జయ కర్, ఎన్సిసి ఆఫీసర్ బెల్లంకొండ వెంకట్, విద్యార్థులు, మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

వరగాని సహకార సంఘం అధ్యక్షునిగా గణేష్‌బాబు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో వరగాని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా సిరిపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కడియాల గణేష్ బాబు గురువారం నియమితులయ్యారు. తనకు ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్‌కు, జిల్లా నాయకులకు మేడికొండూరు మండల నాయకులకు, సిరిపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు గణేష్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

ఇకపై అసెస్‌మెంట్ బుక్‌లెట్ల ద్వారా పరీక్షలు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒకటి నుండి 10 తరగతులు వరకు విద్యార్థులకు సంవత్సరం మొత్తం నిర్వహించనున్న పరీక్షల్లో తెల్ల కాగితాలకు బదులు అసెస్‌మెంట్ బుక్‌లెట్ల ద్వారా పరీక్షలు రాయించడం జరుగుతుందని ఎంఈఓ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం స్థానిక చెంచుపేట కోగంటి శివయ్య మునిసిపల్ ఉన్నత పాఠశాల నుండి క్లస్టర్ల వారిగా మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు బుక్లెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణతో పాటుగా నిర్వహించిన జవాబు పత్రాలను జాగ్రత్తగా పొందుపరుస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలపై ప్రతి విద్యార్థికి సబ్జెక్టుకు ఒక అసెస్‌మెంట్ బుక్ అందించి జవాబులు రాయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కెఎస్‌ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజారెడ్డి, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఆర్‌వీఆర్‌జెసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి 10వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఈనెల 9న నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ , ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తి చేసుకున్న 1023 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను, 153 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లకు పి.జి పట్టాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు టిజెపిఎస్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - గుంటూరు

జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని టిజెపిఎస్ కాలేజిలో గురువారం నిర్వహించిన అండర్ 22 పురుషులు, మహిళల జిల్లా స్థాయి ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఎంపికలలో టిజెపిఎస్ విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. ఖో ఖో క్రీడలో బి.వెంకటరామయ్య, వి.నరేంద్ర, తేజ, వాలీబాల్‌లో కౌషిక్, రాకేష్, శివగోపి, కార్తికేయ, ఇసాక్, యస్.కె.పర్వీన్, అథ్లెటిక్స్‌లో జివివి నాని జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు కళాశాల అధ్యక్షులు శ్యాంసుందర్, సెక్రటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, పాలక వర్గ సభ్యులు, పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వైస్‌ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి, వ్యాయామ అధ్యాపకులు టి.వాసుదేవరావు, ఇంటర్ ఇన్‌చార్జి జి.సురేష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, కోచ్ ఆర్.శివాజి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికలపై నెహ్రూ నికేతన్‌లో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తెనాలి

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్నారు. ఎన్నికలలో విజేతలకు బ్యాడ్జిలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ గెలిచిన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి మాట్లాడుతూ ఎన్నికలలో హెడ్ బాయ్‌గా ప్రైమరీ విభాగంలో కె.కుమార్ శంకర్, హెడ్ గర్ల్‌గా ఆర్.సృజన ఎంపికైనట్లు తెలిపారు. విద్యతోపాటు సామాజిక దృక్పథం కూడా విద్యార్థులు కలిగి ఉండాలని భావనతో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మురళికాంత్, గీతాకాంత్

ఎఎన్‌యు అకడమిక్ ఎఫైర్స్ నూతన డీన్‌గా ప్రొఫెసర్ లింగరాజు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అకడమిక్ ఎఫైర్స్ నూతన డీన్‌గా ఆచార్య సిహెచ్.లింగరాజు నియమితు లయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య లింగరాజు డీన్ పదవిలో రెండేళ్ల పాటు (ఈనెల రెండు నుంచి ఆగస్టు ఒకటి 2027 వరకు) కొనసాగుతారని ఆయన ఉత్తర్వులలో సూచించారు. విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలోని భౌతికశాస్త్రం ఆచార్యునిగాను, విభాగాధిపతిగాను, విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్‌గా ఆచార్య లింగరాజు సేవలందిస్తున్నారు. విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపకులపతి ఆచార్య గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంతో పాటు పలువురు అధికారులు, అధ్యాప కులు, అధ్యాపకేతర ఉద్యోగులు నూతన డీన్ ఆచార్య లింగరాజును అభినందించారు.

డీన్‌గా ఎన్నికైన ఆచార్య లింగరాజు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

పొగాకుకు మద్దతు ధర పొందండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నాణ్యమైన పొగాకును తెచ్చి మద్దతు ధర పొందాలని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు రైతులకు సూచించారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన నలబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని జగ్గారావు గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాణ్యత లేదని సాగుతూ పొగాకు కొనుగోలు చేయ కుండా వెనక్కి పంపుతున్నారని రైతులు జిల్లా వ్యవ సాయాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ పొగాకును ప్రాసెస్ చేసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 22 మంది రైతు దగ్గర నుంచి 163.71 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేశామని చెప్పారు. హెచ్‌డిఎక్స్ రకం కిలో రూ.60లు చొప్పున 109.14 క్వింటాళ్లు, హెచ్‌డిఎం రకం కిలో రూ. 90లు చొప్పున 54.57 క్వింటాళ్ల కొనుగోలు చేశామని తెలిపారు. హెచ్‌డిఎక్స్‌కన్నా తక్కువ ఉన్న పొగాకును కొనుగోలు చేయ రని రైతులకు వివరించారు. పొగాకు తీసుకెళ్ళి తీసుకు రావా లంటే తీవ్రంగా నష్ట పోతామని తక్కువ ధరకైనా కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్‌లోని 32,33 రేషన్ షాపులలో మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రేషన్ షాప్‌లోని రికార్డులను పరిశీలించారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని, అందరికీ రేషన్‌ను సక్రమంగా సరఫరా చేయా లని, అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారి జగ్గారావు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కృత్రిమ కొరత సృష్టించే ఎరువుల వ్యాపారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణం లోని ఎరువుల దుకా ణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌యార్డులో ఉన్న జిడిఎంసి ఎరువుల గోదామును, ధూళిపాళ్ల సహకార సంఘం ఎరువుల గోదాము ను తనిఖీ చేసి ఎరువుల నిల్వలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్‌లోఉన్న ఎరువుల స్టాక్‌కు భౌతిక నిల్వలకు వ్యత్యాసం ఉంటే ఎరువుల సరఫరాను నిలిపి వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఏడిఏ బి.రవిబాబు ఎఓ సుబ్బారెడ్డి ఉన్నారు.

ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి

ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. సత్తెనపల్లి అగ్రి ల్యాబ్‌లో వ్యవసాయ, ఉద్యానవన సహాయకులతో సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈపంటలో క్రాప్ నమోదు ను వేగవంతం చేయాలని సూచించారు.

12న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - కారంపూడి

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సంద ర్భంగా ఈనెల 12వ తేదీన చేపట్టాల్సిన కార్యక్రమంపై గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమ్య, డాక్టర్ విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ కొరకు సంవత్సరం నుండి 19 సంవత్సరాల బాల, బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ శాఖలు సహకరించాలని వారు కోరారు. మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ మీటింగ్ కార్య క్రమంలో మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వరనాయక్, ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి ఎంఈఓ రవికుమార్ అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, హెల్త్‌సూపర్వైజర్లు కే. మల్లయ్య, కే. వెంకటమణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఈనెల 12వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మండల మానిటరింగ్ సెల్ తెలిపారు. గురువారం పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నిర్మూలనపై పోస్టర్ ఆవిష్క రించారు. పాఠశాల, కళాశాల, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న విద్యార్థులందరికీ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. పంపిణీ పై ప్రణాళిక రూపొందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.ధనలక్ష్మి, ఎండిఓ సోమయాజులు, విద్యాశాఖ అధికారు లు ప్రసాదరావు, సత్యనారాయణ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 12వ తేదీన మండలంలోని 19ఏళ్ల లోపు పిల్లల అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చూడాలని కోసూరు మండలం తహశీల్దార్ వెంకటనాగరాజు తెలియ జేశారు. గురువారం మండలాభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన అన్ని శాఖల సమ న్వయ కమిటీ సమావేశంలో తహశీల్దార్ పాల్గొని మాట్లా డారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. అనంతరం సంబంధిత విద్యాశాఖ మహిళా శిశు అభివృద్ధిశాఖ వైద్యఆరోగ్యశాఖ రెవిన్యూ శాఖ గ్రామ సచి వాలయ శాఖ వారు సమన్వయంతో ఏర్పాటు చేసి జయ ప్రదం చేయాలని ఆదేశించారు. వైద్యాధికారిని సిరి చందన మాట్లాడుతూ బాల బాలికల జీర్ణ వ్యవస్థలో చేరిన నులి పురుగుల వలన రక్తహీనత ఏర్పడుతుందని అన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కడుపు లో నులిపురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారని, వాటిని నిర్మూలించాలని తెలిపారు. ఆగస్టు 12వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోకపోతే 20వ తేదీన మాత్రలు వేసుకునేలా చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి శ్రీని వాసరావు ఎస్ఐ రవిబాబు, కాంగ్రెస్ కాశయ్య, మొగల్ జాన్, మన్నెం శ్రీను, బండారు మైసూర్‌బాబు, బాష, వెంకట్రామిరెడ్డి

ఈ- క్రాప్ నమోదు తప్పనిసరి : ఏవో

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని అన్నీ గ్రామాల రైతులు పంట సాగు చేస్తున్న ప్రతీ ఎకరాన్ని వెంటనే ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి టి.బాలాజీ గంగాధర్ తెలిపారు. గురువారం కొత్త పుల్లారెడ్డి గూడెంలో మాట్లాడుతూ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలోని వ్యవ సాయ సహాయకులని సంప్రదించి వెంటనే ఈ-పంటలో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రైతులు పొలాల్లో సాగు చేస్తున్న ప్రతీ ఎకరం ప్రత్తి, వరి, ఇతర పంటలన్నింటినీ వెంటనే క్రాప్ బుకింగ్ చేసుకోవాలని కోరా రు. ఈ-పంటలో నమోదు చేసుకుంటేనే రైతులకు పంటల

పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధకారి బాలాజీ

బీమా వర్తిస్తుంది. పండిన పంటను అమ్ముకోవాలన్నా, పం టల నష్టం జరిగినప్పుడు పంట నష్ట పరిహారం అందా లన్నా, ప్రత్తి, వరిధాన్యం, కంది పంటను అమ్ము కోవాలన్నా తప్పక ఈ-పంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామ్యం కండి

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రకృతి వ్యవసాయం సాగులో విఏఏలు భాగస్వామ్యం కావాలని స్టేట్ రిసోర్స్‌పర్సన్ రామచంద్రం తెలిపారు. స్థానిక రైతుసేవ కేంద్రంలో నకరికల్లు, కారంపూడి మండ లాల విఏఏలకు ప్రకృతి వ్యవసాయంపై గురువారం ట్రైనిం గ్ నిర్వహించారు. రామచంద్రం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలోని తొమ్మిది సార్వత్రిక సూత్రాల గురించి తెలియజేశారు. ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పర్యావరణానికి, భూమికి, నీటికి హాని జరగదన్నారు. కార్య క్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, మండల వ్యవసాయ శాఖాధికారి దేవదాసు, ప్రకృతి వ్యవ సాయ జిల్లా సిబ్బంది ఎన్ఎఫ్ఏ అప్పలరాజు, నంద కుమార్, వైపీ స్వాతి, మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, సుబ్బా రెడ్డి, మోడల్ మేకర్ హసీనా, యూనిట్ ఇన్చార్జి రామ సుబ్బారెడ్డి, జ్యోతి, వీఏఏలు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయంలో రైతులు పంటలు సాగు చేసే విధంగా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు భాగ స్వామ్యం కావాలని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఎం. జగ్గారావు అన్నారు. గురువారం నరసరావుపేటలోని ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రకృతి వ్యవ సాయాధికారిణి కె.అమలకుమారి అధ్యక్షతన శిక్షణా కార్య క్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గా రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించా లన్నారు. అమలకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ సహాయ సంచాలకులు రైతులను ప్రకృతి వ్యవ సాయ దిశగా మళ్లించేందుకు పని చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఏడిఏ కెవి శ్రీనివాసరావు, ఏఓ ఐ. శాంతి, విఏఏ, వీహెచ్‌ఏ, హెచ్ ఆర్ సౌజన్య లక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' పై శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బడి చదువుకు నోచుకోని 15 ఏళ్లు దాటిన వయోజను లలో చదువురాని వారికి చదవడం, రాయడం నేర్పించడం తో పాటు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతను నేర్పించడం కోసం వయోజన విద్యశాఖ అమలు జరుపు తు న్న 'ఉల్లాస్‌వయోజన అక్షరాస్యతా కార్యక్రమం' 2వ విడత 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులైన ఎంపిడిఓ, ఎంఇఓ, ఎపిఎం, ఎపిఓ, సిఎంఎంలకు ఒక్కరోజు శిక్షణను నరస రావుపేట మునిసిపల్ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించారు. శిక్షణా కార్యక్రమా న్ని వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు కె. ఆంజనే యులు ప్రారంభించారు. డిఆర్‌డిఏ, మెప్మాలలో ఉన్న స్వ యం సహాయక బృందాల మహిళలు, ఉపాధి హామీ కూలీల లో ఉన్న చదువురాని వారిని గుర్తించి, వారికి చదువు చెప్ప డానికి ప్రతి 10మందికి ఒకవాలంటీర్ టీచర్ చొప్పున మొత్తం 1,27,565 మంది చదువురాని వారిని ఎంపిక చేసి ఆ వివరాలను అందజేయాలని ఆదేశించారు. గుర్తించిన టీచర్లకు మండలస్థాయి కమిటీలు వారి మండలాలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఉంటుందనీ, శిక్షణ అనంతరం టీచర్లు వారికి కేటాయించబడిన అభ్యాసకులకు క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతను అందించాల్సి ఉంటుంద న్నారు. బాపట్లజిల్లా నోడల్‌అధికారి జి.మల్లిఖార్జున్ మాట్లా డారు. కార్యక్రమానికి కె.మనో రంజన్‌బాబు, రవి గోవర్ధన్ 'రిసోర్స్ పర్సన్స్'గా వ్యవహరించారు. శిక్షణా కార్యక్రమానికి డ్వామా పిడి సిద్ధలింగమూర్తి, వివిధ మండలాల మునిసి పల్ కమిషనర్‌లు ఎంపిడిఓ, ఎంఇఓ,ఎపిఎం, ఎపిఓ, సిఎంఎం వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విఆర్ఓ దుర్గ

రాజుపాలెంలో ఆదివాసీ దినోత్సవం

ప్రజాశక్తి - రాజుపాలెం

విద్య, ఉపాధి ద్వారానే అభివృద్ధిని సాధిస్తారని రాజు పాలెం మండలం వీఆర్వో దుర్గా అన్నారు. గురువారం స్థానిక రాజుపాలెం ఆర్ఆర్ సెంటర్ ఎస్టీ కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆది వాసి దినోత్సవాన్ని డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటి రత్నం అధ్యక్షతన నిర్వహించారు. విఆర్వో దుర్గ మాట్లా డుతూ ఆదివాసీలు అటవీ ప్రాంతంలో అడవిని నమ్ముకొని అడవిలో ఉన్న సంపద తీసుకొని వారు జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు. అడవిలో పక్షులు, జంతువు లను, వేటాడి అడవిలో ఉన్న వనరులు ఆధారంగా జీవిస్తూ ఉన్నారని తెలిపారు. దేశంలో 18కోట్ల మంది మాట్లాడే బాష "గొర్‌బోల్లి" భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చా లన్నారు. యానాది, చెంచు, బుడబుక్కల, బెడ, బుడగ, జంగాల కులాలు విద్యలో వెనుకంజలో ఉన్నారనీ, మీపిల్ల లను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి అవకాశం ఉంటుందని తెలి పారు. వెలుగు కార్యాలయం నుండి సిసి కోటమ్మ మాట్లా డుతూ బాల్యవివాహాలు చేయకుండా పైచదువులకు పంపిం చాలని, విద్య ఉపాధి మహిళా సాధికారత జరిగినప్పుడు మాత్రమే అభివృద్ధి సాధించటం సాధ్యమవుతుందని అన్నా రు. కార్యక్రమంలో మహిళా పోలీసు రమాదేవి ఏపిఓ వెంక టేశ్వర్లు వెల్ఫేర్ వెనీల ఆర్ఆర్‌సెంటర్ టిడిపి ప్రెసి డెంట్ శ్రీనివాసరావు, ఆదివాసీలు, మహిళలు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి జగ్గారావు

ఇరుకుపాలెంలో వ్యవసాయాధికారి పర్యటన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో జిల్లా వ్యవ సాయాధికారి ఎమ్.జగ్గారావు పర్యటించి గురువారం పంటలు వేసిన పొలాలను పరిశీలించారు. పంట నమోదు విధానాన్ని పరిశీలించి పంట నమోదులో తీసుకోవలసిన చర్యలు గురించి గ్రామవ్యవసాయ సహా య కులకు తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్లలోని పంటలను నమోదు చేయాలనీ, పంట నమో దు సమయంలో పంట రకం, పంటవిస్తీర్ణం తప్పులు లేకుండా జాగ్రత్త వహించి నమోదు చేయాలన్నారు. పంట రకాలు తప్పుగా నమోదు చేస్తే ప్రభుత్వం నుంచి పంట కొనుగోలు సమయంలో ఇబ్బందులు వస్తాయన్నారు. ఒకసారి పంట నమోదు చేసిన తర్వాత పంటరకాలు మార్చటం జరుగ దనీ అన్నారు. కౌలు రైతులను, పంటలు వేయని పొలాలను కూడా గుర్తించి తగు జాగ్రతలు పాటిం చాలన్నారు. మండల వ్యవసాయాధికారి యస్.శ్రీధర్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయ కులు సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే కన్నా

ఘనంగా దరువూరి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

డిఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత సత్తెనపల్లి నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ దరువూరి నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణం లోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో దరువూరి నాగేశ్వ రావు చేత ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేక్‌కట్ చేయించి శు భాకాంక్షలు తెలియజేశారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు దరువూరికి పుష్పగుచ్ఛాలు అంద చేసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

తహశీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

ఈద్గాలను పరిరక్షించాలని తహశీల్ధార్‌కు వినతి

ప్రజాశక్తి - తెనాలి

స్మశాన వాటికలు, ఈద్గాలలో మౌలిక వసతులు కల్పించాలని వైసిపి ముస్లిం మైనారిటీ విభాగం అధికారులను కోరింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, అలాగే తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద్గాలలో కనీసం లైటింగ్ సదుపాయం లేదని, ఇంకా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులకు వివరించారు. ఈద్గాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ దుబాయ్‌బాబు, నాయకులు సుభాని, సయ్యద్ గౌస్, షేక్ కాజా, షేక్ ఫరీద్, షేక్ అహ్మది, షేక్ ఆసిఫ్, షేక్ సాదిక్, షేక్ చాంద్ బాషా, షేక్ అజ్మల్, షేక్ యూసుఫ్, షేక్ రఫీ, షేక్ సలీం పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నిక నిర్వహిస్తు అధికారులు

ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ దుగ్గిరాల యూనిట్ ఎన్నికలను గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. దుగ్గిరాల ఎంపీడీవో కార్యాల సూపరింటెండెంట్ వి.చంద్రమోహన్ ప్రెసిడెంట్‌గా, పి.సాంబశివరావు వైస్ ప్రెసిడెంట్‌గా, బి.శ్రీనివాసమూర్తి సెక్రటరీగా, షేక్ మీరావలి ట్రెజరర్, ఎం.నాగ సరిత జాయింట్ సెక్రెటరీగా, టి.పవన్ కుమార్, వి.శ్రీనివాసరావులను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొల్లిపర మండల ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ వి.ప్రతాపరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు..

కెఎల్‌యులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మాట్లాడుతున్న శివకాంచన లత

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ రంజన , కెఎల్ యూనివర్శిటీ కార్యదర్శి డాక్టర్ కోనేరు శివ కాంచనలత, కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోనేరు శివ కాంచనలత మాట్లాడుతూ చేనేత అనేది భారత దేశ జీవనాడి అని తెలిపారు. మంగళగిరిలో తయారయ్యే చేనేత వస్త్రాలలో వందశాతం కాటన్ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ పోటీలు నిర్వహించారు. కలంకారి కళాకారుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ప్రేరణాత్మక ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అన్ని శాఖల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్‌ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, సాక్ డైరెక్టర్ పి. సాయివిజయ్, క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

10న ఎస్‌హెచ్‌ఓలో న్యూరాలజీ వైద్యశిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినెలా రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టులతో ఉచితవైద్య శిబిరాలలో భాగంగా ఆగస్టు 10వ తేదీ న్యూరాలజీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవాకుమార్, పావులూరి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.నటరాజ పాల్గొంటారన్నారు. మెదడు, నరాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రూ.15 వేల జీతం కోసం కొనసాగిన నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

నిరసన తెలియజేస్తున్న కార్మికులు

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికులకు నెలకు రూ.15 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన కార్యక్రమం గురువారం నాటికి ఐదో రోజు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల శ్రమను కాంట్రాక్టర్ దోచుకోవడం సరికాదని అన్నారు. నెలకు 5000 రూపాయల దోచుకొని 10000 రూపాయలు చెల్లించడం సబబు కాదన్నారు. న్యాయంగా వారికి చెల్లించాల్సిన 15 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఎం.బుక్ కార్మికులు పాల్గొన్నారు.

చేనేతకు చేయూతనిచ్చిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - మంగళగిరి

మండల్, ప్రగడ కోటయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చేనేత రంగానికి ఊతమిచ్చేలా నేతన్నలను ఆదుకునేందుకు, చేనేత వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించేలా, చేనేతకు చేయూతనిచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం మండల్ డే, జాతీయ చేనేతల దినోత్సవాల సందర్భంగా మండల్, ప్రగడ కోటయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారేపల్లి మాట్లాడుతూ ఇదే రోజున బి.పి. మండల్ కమిషన్ ప్రతిపాదించిన 27 శాతం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లను జాతీయస్థాయిలో ఆనాటి ప్రధాని వీపీ సింగ్ అమలు జరిపిన రోజుగా మండల్‌డే ను జరుపుకుంటున్నామన్నారు. ఇంకా వారు హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్ల వరకు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల దాకా ఉచితంగా విద్యుత్ అందించాలని సీఎం ఆదేశించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, గుంటూరు నగర అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్, రాష్ట్ర నాయకులు కావేటి వేణుగోపాల్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు, జాయింట్ కార్యదర్శి టి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు వైసిపి నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రగడ కోటయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. చేనేత కార్మికులను సత్కరించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గతంలో ప్రతి చేనేత కార్మికుడు కష్టాన్ని గుర్తించి సంవత్సరానికి 24వేల అందించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేనేతను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డి.వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, జిల్లా చేనేత విభాగ నాయకులు ఊట్ల పాల శ్రీనివాసరావు, మునగాల మల్లేశ్వరరావు, ఎం. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

చేనేత పరిరక్షణ కమిటీ, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి నగర పరిధిలోని ఎన్నారై వై.జంక్షన్, రైల్వే స్టేషన్ వద్ద గల నేతన్న, నేతక్క విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, జొన్నాదుల వరప్రసాద్ (మణి), రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మురుగుడు లక్ష్మీనారాయణ, నీలి నాగమల్లేశ్వర రావు, నందం బ్రహ్మేశ్వరరావు, బత్తూరి మోహనరావు, దొడ్డి ఈశ్వరరావు, బత్తుల గిరి పాల్గొన్నారు.

ప్రతి తల్లీ పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డలకు పాలివ్వాలి

ప్రజాశక్తి - తాడికొండ

మాట్లాడుతున్న కృష్ణకుమారి

మూఢనమ్మకాలు వీడి ప్రతి తల్లి పౌష్టిక ఆహారం తీసుకొని బిడ్డలకు పాలు ఇవ్వాలని అంగన్వాడీ సూపర్వైజర్ కె.కృష్ణకుమారి అన్నారు. గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముర్రుపాల ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం.సరళ, ఎం.ప్రేమకుమారి, డి.కుమారి, జాస్మిన్, రోజా ఆశా వర్కర్లు ఎం.రమాదేవి, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

ప్రజాశక్తి - తెనాలి

ఆరోగ్య సమస్యలపై సతమతమయ్యే సామాన్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక బోస్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో నలుగురు లబ్ధిదారులకు గురువారం రూ.12.76 లక్షల చెక్కులను సీఎం సహాయ నిధి నుంచి అందించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి మాట్లాడారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధిత కుటుంబానికి నివాస స్థలం అందజేత

ప్రజాశక్తి - తెనాలిరూరల్

నీరజకు ఇంటి పట్టా అందజేస్తున్న మంత్రి

క్యాన్సర్ బాధిత కుటుంబానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నివేశన స్థలం పట్టా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ గత నెల 30న రూరల్ గ్రామం కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్ పరిశీలించేందుకు వచ్చిన మంత్రికి క్యాన్సర్‌తో బాధపడుతున్న జంపని నాగార్జునరావు తనకు కనీసం ఇల్లు లేదని, నివేసన స్థలం కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి మనోహర్ జగనన్న కాలనీలో 72 గజాల నివేశన స్థలం ఏర్పాటు చేశామని క్యాంపు కార్యాలయానికి పిలిపించి మంత్రి చేతుల మీదగా పట్టా అందించారు. నాగార్జునరావు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

247వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 247 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, కేసీవర్క్స్ యూనియన్ కార్యదర్శ కె.స్టీవెన్, కమిటీ సభ్యులు వై.సాంబశివరావు, బి.సూర్యప్రకాశ రావు ప్రారంభించారు. దీక్షలలో సి.హెచ్.పిచియ్య, కె.హగ్గయ్య, వేము రిబ్కా, కొండా. ఏడుకొండలు, కె.అంకమ్మ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరావు, ఎం.గురవయ్య, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం, షేక్ ఇమాంబి, టి.దుర్గాభవాని, వై.రమాదేవి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్

క్షతగాత్రునికి కొమ్మారెడ్డి కిరణ్ సాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల ప్రమాదం జరిగి హాస్పిటల్లో చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల శబరి కుమార్‌కు తెలుగుదేశం తాడేపల్లి మండలం మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన మొక్క పాటి యేసు ప్రసాద్ పదివేల రూపాయలను బాధితుడు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిపోయిన శ్రీనివాసరావు, ముసలయ్య పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న విద్యార్థులు

రైతులకు వ్యవసాయ విద్యార్థుల సూచనలు

ప్రజాశక్తి - తెనాలి

వ్యవసాయ రంగంలో పిఆర్ఎ టెక్నిక్స్, ప్రభుత్వం తెచ్చిన సరికొత్త విధానాలపై రైతులకు కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన అగ్రికల్చరల్ బిఎస్సీ విద్యార్థులు గురువారం అవగాహన కల్పించారు. రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి రూరల్ గ్రామం కొలకలూరులో రెండు రోజులుగా పర్యటించిన విద్యార్థులు గ్రామ పటం, వ్యవసాయ విస్తీర్ణం, సాగు చేస్తున్న వివిధ రకాల పంటలపై అధ్యయనం చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎబిఎం చర్చి వద్ద విద్యార్థులు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం ద్వారా భూమి నిస్సారమవుతుందని, సేంద్రీయ ఎరువులు వినియోగం భూమికి శ్రేయస్కరమని, ఆరోగ్యానికి మంచిదని రైతులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్రీనిధ్, బాలాజి, గిరిధర్, శ్యామ్, వెంకట సాయి, ప్రవీణ్, విఎఎ నాగరాజు, ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌ఛార్జి జి.రేణుకా కుమారి పాల్గొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్‌తో మాట్లాడుతున్న సినీ దర్శకుడు దిలీప్‌రాజా

సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరించండి

మంత్రి దుర్గేష్‌ను కలిసిన దర్శకుడు దిలీప్‌రాజా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎపిలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను కోరినట్లు దర్శకులు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు దిలీప్ రాజా తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మంత్రి దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెనాలి మా ఎపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలిప్‌రాజా మాట్లాడుతూ ఎపిలో సినీ నిర్మాణాలు చేపడితే ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలు అందజేస్తారో తెలిపాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం చిత్రీకరణ జరుపుకున్న సినిమాలకు సబ్సిడీ పెంచాలని కోరినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఫిలింనగర్ పేరుతో ఆంధ్రప్రదేశ్ లో ఆధార్ కార్డు ఉన్న నటీనటులకు, సాంకేతిక నిపుణులకు రాజధానిలోనే స్థలాలను కేటాయించాలని తెలియజేశామన్నారు. భవానీ ద్వీపం, కొండవీడు, తలకోన, గోదావరి తీరం, సూర్యలంక బీచ్, విశాఖపట్నం, లంబసింగి, మారేడిమిల్లి, నిజాంపట్నం ఓడరేవు, ఉప్పలపాడు పక్షుల కేంద్రం లాంటి ఎన్నో అందమైన లోకేషన్లపై ఎప్డిసి ద్వారా ప్రచారం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పైన తెలిపిన అంశాలపై పరిశీలన చేసి హైదరాబాద్ సినీ ప్రముఖులతో మాట్లాడాతామని, ప్రత్యేకంగా మా ఎపిని ఆహ్వానించి తగు సూచనలు, సలహాలు తీసుకుంటామని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సినిమాల్లో అవకాశం కల్పిస్తామని కొందరు వ్యక్తులు మోసం చేస్తున్న తీరును మంత్రికి వివరించామన్నారు. నటుడు మిలిటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులతో ఏసీబీ డైరెక్టర్ జయలక్ష్మి, వివా చైర్మన్ విద్యాసాగర్ తదితరులు

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : ఏసీబీ డైరెక్టర్ జయలక్ష్మి

ప్రజాశక్తి - పెదకాకాని

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవచ్చుకోవాలని ఏసీబీ డైరెక్టర్ జయలక్ష్మి కోరారు. నంబూరు గ్రామంలోని వివాస్కూల్‌లో విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలు, బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు, విద్యార్థి నాయకులను గుర్తించి అధికారికంగా బాధ్యతలు అందించు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్ ఏసిబి డైరెక్టర్ ఆర్.జయలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో జయలక్ష్మి, వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్‌తో కలసి క్రీడలు సాంస్కృతిక నాయకులు, పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తోపాటు జట్టు స్ఫూర్తిని పెంపొందించేలా పాఠశాలలో ఏర్పాటు చేసిన హానెస్టి, కంప్యాషన్, కరేజ్, ట్రూత్, లాయల్టీ హౌస్‌లకు కెప్టెన్, వైస్ కెప్టెన్, ప్రిఫెక్ట్స్‌లకు బ్యాడ్జీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లడుతూ దేశ ఎదుగుదలకి సమర్ధవంత మైన నాయకుల అవసరం ఉందని అన్నారు. నెల్సన్ మండేలా స్ఫూర్తితో నాయకులు తారతమ్యాలు లేకుండా సేవ చేయాలని విద్యార్థి నాయకులకు సూచించారు. భవిష్యత్తును అంచనావేసి వ్యూహంతో ముందుకు అడుగు వేయాలని తెలిపారు. విలువలతో జీవించడం ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, పి.వై.పి. కోర్డినేటర్ ఏ.కే.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సవరణల పేరుతో ఓటర్లను తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి - పెదకాకాని

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణల పేరుతో బీహార్ రాష్ట్రంలో లక్షలాది ఓట్లు తీసివేయడం అన్యాయం, అప్రజా స్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. గురువారం పెదకాకాని సుందరయ్య కాలనీలో కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ బీహార్లో త్వరలో జగనున్న శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని ఓటర్ల లిస్టులు మార్పులు చేర్పులు చేయడం సహజమని అయితే ఏకపక్షంగా 67 లక్షల ఓట్లు రద్దు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించింది అని ఓటరుగా నమోదు అవ్వడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డుల వంటివి ప్రామాణికంగా తీసుకుంటారని అందుకు భిన్నంగా ఇక్కడ ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమగ్ర సవరణల పేరుతో ఇక్కడే జన్మించాను అని అన్న రుజువు చేసే పత్రాలను సమర్పించ మనడంతో నిరుపేదలు కూలీలు వలస కార్మికులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ దేశంలో పుట్టినట్లు నిరూపించుకునే బంధనాలు రాజ్యాంగ విరుద్ధమని దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఇలాంటి నిబంధనలే తీసుకువచ్చే ప్రమాదం ఉందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి అడ్డగోలుగా నిబంధనలు తీసుకువస్తున్నాయన్నారు. సిపిఎం పార్టీ అలాంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకరిస్తుందని ఆయన తెలియజేశారు. సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఓటర్ల జాబితా సవరణలు చేయడం మంచి పద్ధతి కాదని అలాంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.సాంబయ్య, నాగేశ్వరరావు, ఉల్లంఘుల శివయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.కె.మస్తానమ్మ, ఎం.వెంకాయమ్మ, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు

ఉత్సాహంగా జావెలిన్‌త్రో పోటీలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జావెలిన్ త్రో పోటీలు ఘనంగా జరిగాయి. స్థానిక బిఆర్ స్టేడియంలో గురువారం ఉదయం జాతీయ జావెలిన్ డే పురస్కరించుకుని అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు 14, 16, 18, 20 బాల బాలికలు, పురుషుల మహిళల విభాగంలో జరిగాయి. అంతర్జాతీయ వెటర్నన్ క్రీడాకారుడు జి శేషయ్య ప్రారంభించారు. పోటీలకు జిల్లా నలుమూలల నుండి క్రీడీకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రవి కే.రాజు, సుబ్రహ్మణ్యం, చిన్న నాని తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

పోటీల ఫలితాలు : బాలుర విభాగంలో అండర్ 14లో మొదటి స్థానం మహబూబ్ బాషా రెండోస్థానం ఎస్.కె.అబ్దుల్, మునిఫ్ తృతీయ స్థానం పి.దీపక్ నిలిచారు. అండర్ 16లో హరి వెంకట అఖిల్, ఎస్.కె.ముజావర్ ఉస్మాన్, ఎం. శ్రీనివాస్ మొదటి మూడు స్థానాలు సాధించారు. అండర్ 18 లో కె.వెంకట వసంత చరణ్, ఎస్.అంజిబాబు, సిహెచ్.షణ్ముఖ ప్రతిభ కనబర్చగా అండర్ 20లో జి.భూపతి, ఎస్.మంజునాథ్ రాఘవేంద్ర, డి.బోలనాథ్ సాధించారు. బాలికల విభాగంలో అండర్ 14లో ఎం.డి.కరిష్మా, కె.సౌమ్య., ఆర్.సారిక, అంజలి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అండర్ 16 లో వి.శోభిత, ఎస్.నాగచైత్ర, బి.నమ్రత, అండర్ 18లో రూపులిక పాత్ర, ఎండి ఆసియా, పారా జావెలిన్‌లో పి.తన్మయిశ్రీ బంగారు పతకం సాధించింది. అండర్ 20లో ఎస్.కె.షాజహాన్‌బి, ఎం.నేహా, జి.శైలజా పతకాలు సాధించారు.

ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన వ్యక్తికి రూ.కోటి పరిహారం

ఇన్స్యూరెన్స్ కంపెనీకి జిల్లా ఫోరం ఆదేశం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

రైలు కింద పడి, రెండు కాళ్లు కోల్పోయిన వ్యక్తికి ప్రమాదం జరిగిన నాటి నుంచి 7శాతం వడ్డీతో కలిపి రూ.1కోటి చెల్లించాలని స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీని జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. అంతేకాకుండా క్లైమ్ చెల్లించకుండా బాధితుడికి మానసిక వేదన కలిగించినందుకు రూ.10వేలు పరిహారం, కోర్టు ఖర్చుల కింద అదనంగా మరో రూ.3వేలు అదనంగా చెల్లించాలని ఆదేశించింది. గురువారం కమిషన్ చైర్మన్ కె.విజయలక్ష్మి సభ్యుడు జి.పున్నారెడ్డిలు ఈ మేరకు తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే వినుకొండ విష్ణుకుండి నగర్‌కు చెందిన దేసు సీతారామాంజనేయులు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.37,772లు చెల్లించి 2021 సెప్టెంబర్ 3న ఇన్స్యూరెన్స్ పాలసీ తీసుకున్నాడు. ఈ పాలసీ 2022 సెప్టెంబర్ 2 వరకు అమలులో ఉంది. దీనికి ముందు కూడా అతడు ఇదే విధమైన పాలసీ తీసుకొని ఉన్నాడు. 2021 అక్టోబర్ 5న అతడు అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో వినుకొండ నుంచి విజయవాడ వచ్చేందుకు ఉదయం 10:15కు రైల్వే స్టేషన్‌కు వెళ్లి టికెట్ తీసుకున్నాడు. అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చేందుకు కొద్ది సమయం ఉండటంతో ప్లాట్‌ఫారం దాటి కొద్ది దూరం ముందుకు వెళ్లి మూత్ర విసర్జన చేసి తిరిగి ప్లాట్ ఫారం వైపు వస్తుండగా రాయి తగిలి రైలు పట్టాలపై పడిపోయాడు. అదే సమయంలో అటుగా మరో రైలు వచ్చి ఆ పట్టాలపై వెళ్లడంతో అతని రెండు కాళ్లు తెగిపోయాయి. అతనిని రైలు సిబ్బంది వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని అమర్ ఆర్థోపెడిక్ సెంటర్‌కు తరలించగా 30 రోజులు పాటు ఆసుపత్రిలో అతనికి చికిత్స జరిగింది. వైద్యం కోసం రెండున్నర లక్షలు ఖర్చు చేయాల్సి వచ్చింది. ఆసుపత్రి నుంచి బయటికి వచ్చిన అనంతరం సీతారామాంజనేయులు తాను తీసుకున్న రెండు పాలసీలకు ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ కోసం అర్జీ దాఖలు చేయగా కంపెనీ ముందు తీసుకున్న పాలసీకి సంబంధించి మాత్రమే రూ. 74 లక్షలు చెల్లించింది. సీతారామాంజనేయులు ఉద్దేశపూర్వకంగా ఆత్మహత్య చేసుకునేందుకుగాను రైలు కింద పడ్డాడని, మొదటి పాలసీ తీసుకున్న విషయాన్ని దాచి రెండో పాలసీని తీసుకున్నాడని చెప్పి రెండో పాలసీ మొత్తాన్ని చెల్లించేందుకు నిరాకరించింది. దీంతో సీతారామాం జనేయులు జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేశాడు. ఈ ఫిర్యాదు పై ఇరుపక్షాల వాదనలు విన్న జిల్లా వినియోగదారుల ఫోరం గురువారం తీర్పు చెప్పింది.

మ్యాప్ లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా గ్రామపంచాయతీ అధికారి నాగేశ్వరావు నాయక్

శాశ్వత హక్కు పత్రాలు అందించేందుకు స్వామిత్ర

ప్రజాశక్తి- నకరికల్లు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గల గ్రామకంఠంలో నివాస గృహాలకు, నివాస స్థలాలకు యాజమాన్య శాశ్వత హక్కు పత్రాలు అందించేందుకు స్వామిత్ర కార్యక్రమాన్ని నకరికల్లో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా గ్రామపంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ గ్రామ కంఠంలోని భూముల మ్యాపులను పరిశీలించి సర్వే బృందానికి పలు సూచనలు జారీ చేశారు. నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు వెంకట శివప్రసాద్, అప్పారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

9,10 తేదీల్లో జూడో పోటీలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

బాలబాలికలు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా 3 శాతం రిజర్వేషన్లతో ఉద్యోగ అవకాశాలు పొందాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదపరిమిలో ఈనెల 9,10 తేదీల్లో జరగన్న సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్స్ జూడో ఛాంపియన్‌షిప్ క్రీడాపోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పెదపరిమిలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగే ఈ క్రీడా పోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరినాయుడు, జనరల్ సెక్రటరీ బి.కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెదపరిమిలో మువ్వా చిన్న బాపిరెడ్డి చారిటబుల్ క్రీడాప్రాంగణంలో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పల్నాడు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, పెదపరిమి టిడిపి నాయకులు పుట్టా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.